

బడంగ్‌పేట్‌లో అయ్యప్ప పూజలో ఎమ్మెల్యే సబితారెడ్డి, కార్పొరేటర్లు

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

సరూర్‌నగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్నాజంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బడంగ్‌పేట్‌లో అయ్యప్పస్వామి మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురుస్వాములు, ఇతర స్వాములు హాజరై భజనలు చేశారు. అనంతరం పడి వెలిగించి హారతి ఇచ్చారు. మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సుదర్శన హోమం



సుదర్శన హోమం చేపడుతున్న వేదపండితులు, పాల్గొన్న మహిళలు

మన్సూరాబాద్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): వేద హవనము సహిత గజేంద్రమోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాల్లో భాగంగా బుధవారం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. నాగోల్ డివిజన్ జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో వైదిక విజ్ఞాన ట్రస్టు, ధర్మరక్ష సంస్థ ఆధ్వర్యంలో జనప్రియ ఎన్‌క్లేవ్ రెసిండెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, పరిసర ప్రాంతాల నివాసితులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం భద్రాచల ఆస్థాన వేద పండితులు, ఉభయ వేదాంత విద్వాన్ శ్రీగుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యుల ప్రవచనాలు ఆకట్టుకున్నాయి.



బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించి బ్యాటింగ్ చేస్తున్న పారిజాతారెడ్డి

క్రికెట్ గ్రౌండ్ ప్రారంభం

సరూర్‌నగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను బుధవారం మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె బ్యాటింగ్ చేసి పలు బంతులను ఎదుర్కొన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర్ రైతు సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, నాయకులు సుభాన్‌యాదవ్, జగన్, మురళీమోహన్, మల్లేశ్‌యాదవ్, కృష్ణ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం

సరూర్‌నగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించి ఇల్లు దగ్ధమైన బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్‌గుల్ 31వ డివిజన్‌లోని బాలాజీనగర్‌కు చెందిన బాధితురాలు లక్ష్మికి మేయర్ చిగిరింత పారిజాతా నర్సింహారెడ్డి రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల లక్ష్మి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తలెత్తి ఇల్లు కొంత భాగం దగ్ధం కాగా, ఇంట్లోని వస్తువులు చాలామటుకు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న మేయర్ ఆ ఇంటిని సందర్శించి బాధితురాలిని పరామర్శించారు. బుధవారం బాధితురాలు లక్ష్మికి రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బాలాజీనగర్‌కాలనీ అధ్యక్షుడు కొండా శ్రవణ్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న కాలనీ ప్రతినిధులు

శ్రీరమణకాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

చంపాపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని శ్రీరమణకాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా సూదిని వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం. కాంతారెడ్డి, కోశాధికారిగా నందడి మురళీధర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా కసిరెడ్డి దశరథరామిరెడ్డి, మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా కొండల్, మహిపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా లింగయ్య, శ్రీశైలంగౌడ్, జాయింట్ సెక్రటరీగా మల్లేష్, కనకాచారి, సలహాదారులుగా రవీందర్‌నాయక్, ఎల్.శ్రీకాంత్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.కాంతారెడ్డి, కార్యవర్గ సభ్యులను కాలనీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కాలనీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేయనున్నట్లు అధ్యక్షుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, టెంపుల్ కమిటీ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, రవీందర్, రవిచంద్ర, ప్రవీణ్, అరుణ్‌రాజ్, యాదయ్య పాల్గొన్నారు.



నండూరి సుమిత్ర సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న వీరయ్య

ప్రజా ఉద్యమాల్లో నండూరి దంపతులది చెరగని ముద్ర

వనస్థలిపురం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా, ప్రజా ఉద్యమాల్లో నండూరి ప్రసాద్‌రావు, సుమిత్ర దంపతుల పోరాటాలు ఎంతో కీలకమని, ఉద్యమాల్లో వారిరువురు చెరగని ముద్ర వేశారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు ఎస్.వీరయ్య పేర్కొన్నారు. సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో నండూరి సుమిత్ర సంస్మరణ సభను బుధవారం హయత్‌నగర్ డివిజన్ ద్వారకామయినగర్‌లోని గ్రీన్‌మెడోస్ హోం కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు భూపాల్, సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పగడాల యాదయ్య, రమా, ఈశ్వరరావు, ప్రసాద్, జిల్లా నాయకులు చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డి, రుద్రకుమార్, సీహెచ్ వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, కృష్ణయ్య, దోనూరు కృష్ణారెడ్డి, ఎం.వీరయ్య, మల్లేశం పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

అల్వాల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయించే మచ్చబొల్లారం దిన్నిబస్తీకి చెందిన సీహెచ్.రవి(56) బుధవారం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. మచ్చబొల్లారం తోటపెంటారెడ్డి గార్డెన్ సమీపంలోని చర్చి వద్ద ఎర్తింగ్ కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్‌పై ఐరన్ ప్లేట్‌ను తొలగించే ప్రయత్నంలో ఇలా జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు, కాలనీవాసులు



మాదన్నపేటలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి, సహదేవ్‌యాదవ్ తదితరులు



నాగార్జునకాలనీలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తదితరులు

ఆదర్శప్రాయుడు అటల్‌జీ

● ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

సరూర్‌నగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శప్రాయుడైన మహానేత అని, ఆయన భారత జాతి గర్వించదగ్గ నాయకుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని బుధవారం నాదర్‌గుల్‌లో కార్పొరేటర్ నిమ్మల సునీతాశ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటల్‌జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ చౌరస్తాలో..

మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో బీజేవైఎం మీర్‌పేట్ శాఖ ప్రధాన కార్యదర్శి కొత్త రాజేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాజ్‌పేయి జయంతి వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యెడ్ల మల్లేశ్‌ముదిరాజ్, ఇంద్రావత్ రవినాయక్, జిల్లెల అరుణాప్రభాకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు విజయ్‌కుమార్, రాఘవేందర్‌గౌడ్, భూషణం, రవీందర్‌గౌడ్, అనిల్, లత, ప్రభాకర్, రమేశ్, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో..

మీర్‌పేట్ చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బీజేపీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, కె.సోమేశ్వర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కరుణానిధి, హరినాథ్‌రెడ్డి, గౌరీశంకర్, జ్యోతీకిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాదర్‌గుల్‌లో వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న శ్రీరాములుయాదవ్

సైదాబాద్, ఐఎస్‌సదన్‌లలో..

సైదాబాద్: సైదాబాద్, ఐఎస్‌సదన్, కుర్మగూడ డివిజన్‌లలో బీజేపీ నేతలు వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, నిరంజన్‌యాదవ్, బండ వెంకట్‌రెడ్డి, రమణ్ సింగ్, ఐఎస్‌సదన్ డివిజన్‌లో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి వీరేందర్ బాబుయాదవ్, వాజ్‌పేయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హయత్‌నగర్, తుర్కయంజాల్‌లో..

హయత్‌నగర్: హయత్‌నగర్, తుర్కయంజాల్, కొహెడా ప్రాంతాల్లో వాజ్‌పాయ్ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కొహెడా బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ చిత్రపటానికి పలువురు సీనియర్ నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు సామల బాల్‌రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, కందాళ భల్‌దేవ్‌రెడ్డి, యంజాల శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, మాజీ సర్పంచ్ అర్జున్, మాజీ ఎంపీటీసీ మహేష్, సింగిరెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో..

హయత్‌నగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పేయి చిత్రపటానికి స్థానిక కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బండారు భాస్కర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, గోవిందాచారి, గంగని శ్రీను, వెంకటేష్, జాంజ్యానాయక్, పిట్టల జంగం, ఎర్ర శ్రీకాంత్, మొగులయ్య, రాము, శంకర్‌నాయక్, ఉగాది బాలు, గోపాల్, అమల, అరుణ పాల్గొన్నారు.

మన్సూరాబాద్, నాగోల్‌లలో..

మన్సూరాబాద్: నాగోల్ డివిజన్ పరిధిలోని బీజేపీ కార్యాలయం వద్ద నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్‌యాదవ్ వాజ్‌పేయి చిత్రపటానికి పూజమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పారిశుధ్య మహిళా సిబ్బందిని సన్మానించిన కార్పొరేటర్ అరుణ వారికి చీరలు పంపిణీ చేశారు.



వృద్ధురాలికి దుప్పటి అందజేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, బీజేపీ నాయకులు బద్దం బాలకృష్ణగౌడ్, వస్పరి మల్లేష్, పాల్వాయి సంజీవరెడ్డి, చంద్రశేఖర్, పంగా శ్యామ్‌కుమార్, నరేందర్‌రెడ్డి, నరేష్ గౌడ్, రాజాచారి, రాధిక, సరస్వతి పాల్గొన్నారు.

వాజ్‌పేయి పాలన ఆచరణీయం: కొప్పుల

దేశ ప్రధానిగా వాజ్‌పేయి సుస్థిరపాలన రాజకీయ నాయకులకు ఆచరణీయమని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మన్సూరాబాద్ చౌరస్తా వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కొత్తపేట: కొత్తపేటలోని సప్తగిరికాలనీలో బీజేపీ అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ పవన్‌కుమార్ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు అశ్విన్ సింగ్, కొత్త తిరుమల్, తోట మహేందర్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, రాధిక, వైజయంతి, లావణ్య పాల్గొన్నారు.



మూసారాంబాగ్‌లోని కృష్ణతులసినగర్ కమ్యూనిటీహాల్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి తదితరులు



పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్



మన్సూరాబాద్ చౌరస్తా వద్ద వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

● సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

● యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సర్వే రిపోర్ట్ విడుదల

పంజాగుట్ట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య అవినీతి అని, ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రధాన సలహాదారు లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్రతో కలిసి ఈ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతీ కార్యాలయంలో ఉద్యోగి కుర్చీ వెనుక నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బ్రోకర్లు ఉండకూడదని, ప్రతి ఫైలు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని ఫైళ్లను వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడా నగదు చెల్లింపులు లేకుండా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14,345 మందిని సర్వే చేశామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా జరుగుతోందని.. 76.7 శాతం మంది ఈ విషయం చెప్పారన్నారు. ఆ తర్వాత విద్యుత్తు శాఖ 59.7 శాతం, రిజిస్ట్రేషన్ శాఖ 55.4 శాతం, పోలీస్ శాఖ 52.3 శాతం, మున్సిపల్ శాఖ 49.4 శాతం, ఎక్సైజ్ శాఖ 47.8 శాతం, ట్రెజరీ శాఖ 46.4 శాతం, రవాణా శాఖ 42.1 శాతం మేర అవినీతి జరుగుతోందని.. అటవీ శాఖలో అతి తక్కువగా 28.2శాతం అవినీతి ఉన్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.దేవేందర్, కె.రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బి.రాజేష్, కె.ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ పాల్గొన్నారు.



సర్వే నివేదికను విడుదల చేస్తున్న మాజీ జేడీ లక్ష్మీనారాయణ

నిరుపయోగంగా వే బ్రిడ్జిలు

● రైతులపై వ్యయభారం

ఓల్డ్‌మలక్‌పేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు ఉపయోగపడాల్సిన వేబ్రిడ్జిలు నిరుపయోగంగా మారాయి. కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు గురైనా వాటిని రిపేరు చేయించే వారే లేరు. మార్కెట్‌లో ప్రధాన ద్వారం ముందు రెండు, మధ్యలో మరొకటి మొత్తం మూడు వేబ్రిడ్జిలు ఉన్నాయి. ఇందులో ఏ ఒక్కటి కూడా పని చేయడం లేదు. వాటి వల్ల రైతులకు ఉపయోగం లేకుండా పోయింది. వాటి మీద వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. చెత్తచెదారం వేస్తున్నారు. అవి పనిచేయకపోవడంతో మార్కెట్‌కు ధాన్యాన్ని అమ్ముకునేందుకు వచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో రైతుల వద్ద నామమాత్రం రుసుం తీసుకుని ధాన్యం తూకం వేసేవారు. ఇక్కడ వేబ్రిడ్జిలు పనిచేయకపోవడం తో రైతులు బయట ప్రైవేటు కాంటాల వద్ద ధాన్యాన్ని తూకం వేయించుకొని మార్కెట్‌కు తెస్తున్నారు. తద్వారా రైతులపై అధిక వ్యయభారం పడడమే కాకుండా నష్టపోయే అవకాశం ఉంది. మరోవైపు వాటి ద్వారా వచ్చే కొంత ఆదాయం కూడా మార్కెట్ కోల్పోతుంది. రెండువిధాల నష్టం వాటిల్లుతుంది. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌కు ప్రతిరోజు వందలాది వాహనాలు వస్తుంటాయి. ఎక్కువగా ఉల్లి, మిర్చి రైతులు ధాన్యాన్ని తెస్తుంటారు. సంవత్సరం పొడవునా ఉల్లి విక్రయాలు ఇక్కడ పెద్దఎత్తున కొనసాగుతాయి. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు ఇటీవలే నూతన పాలకవర్గం ఏర్పాటయింది. మార్కెట్‌లో నెలకొన్న సమస్యలపై అధికారులు, పాలకవర్గం దృష్టిసారించి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.



నిరుపయోగంగా ఉన్న వేబ్రిడ్జి



మునగనూరు షెకీనా ఫెలోషిప్ చర్చిలో కేక్ కట్‌చేస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి



పెద్దఅంబర్‌పేట్ క్రిస్మస్ వేడుకల్లో కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి తదితరులు



క్రిస్మస్ సందర్భంగా సరూర్‌నగర్ హోలీ లార్డ్ చర్చిలో జరిగిన వేడుకల్లో తెలంగాణ మాలల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సరూర్‌నగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన స్వేచ్ఛ ఇచ్చి గౌరవించిందని, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేసి పండుగను ఉత్సాహంగా జరుపుకునేలా ప్రోత్సహించిందని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. బుధవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి క్రైస్తవులకు తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు.



కృష్ణతులసినగర్‌లోని బేతనీయ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ సందేశం ఇస్తున్న పాస్టర్ శామ్యూల్ బాబు బైరపోగు

సరూర్‌నగర్‌లో..

ఎల్బీనగర్ : సరూర్‌నగర్‌లోని హోలీ లార్డ్ చర్చిలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ పాల్గొని క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హోలీ లార్డ్ చర్చి పాస్టర్ రెవరెండ్ పాల్‌రాజ్, క్రీస్తు సంఘం చర్చి పాస్టర్ దేవకృపానందనం పాల్గొన్నారు.

మునగనూరులో..

హయత్‌నగర్: మునగనూరు షెకీనా ఫెలోషిప్, కమ్మగూడ బాలయేసు చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మునగనూరులో జరిగిన వేడుకలకు రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. మునగనూరు క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఇషాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునగనూరు కౌన్సిలర్ వేముల స్వాతిఅమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొత్తకుర్మ శివకుమార్, మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యురాలు నక్క సువర్ణరాజు గౌడ్, గుత్త వెంకట్‌రెడ్డి, పాండురంగ, రాజేస్‌గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని కమ్మగూడ బాలయేసు పుణ్యక్షేత్రంలో కమ్మగూడ పరిసరా కాలనీలకు చెందిన వేలాదిమంది క్రైస్తవులు ఉదయం ప్రార్థన చేశారు. చర్చి ఫాదర్ ఇచ్చిన సందేశాన్ని అందరు శ్రద్ధగా విన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి

పెద్దఅంబర్‌పేట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ 9వ వార్డులోని బెలీవర్ ఈస్టర్న్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి, దండెం రాంరెడ్డి హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవులకు నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జయకుమార్, సుజాత, సైమన్, తాతరావు, కృష్ణ, నగేష్, మోషే, విజయ్, రాజు, జగన్, మల్లికార్జున్, విజయకుమార్ పాల్గొన్నారు.



మూసారాంబాగ్‌లోని క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో రెవరెండ్ ప్రభుచరణ్‌ను సన్మానిస్తున్న క్రైస్తవులు

సైదాబాద్, ఐఎస్‌సదన్, అక్బర్‌బాగ్‌లలో..

సైదాబాద్ : సైదాబాద్, ఐఎస్‌సదన్, అక్బర్‌బాగ్‌లోని చర్చిల్లో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలు పాటలు పాడి, నృత్యాలు చేసి ఆనందాన్ని పంచుకున్నారు.